డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు

7న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి హృదయాలయం (చిన్నపిల్లల గుండె చికిత్సల) ఆసుపత్రిలో కాంట్రాక్టు ప్రాతిపదికన డ్యూటీ మెడికల్ ఆఫీసర్ సేవలందించేందుకు ఎంబిబిఎస్ విద్యార్హత గల అభ్యర్థులకు ఫిబ్రవరి 7వతేదీన వాక్ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు టిటిడి పిఆర్ఓ సోమవారం ప్రకటన తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రి ప్రాంగణంలో గల శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఉదయం 10గంటలకు వాక్ఇన్ ఇంటర్వ్యూ జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాల ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు వెబ్సైట్ను సంప్రదించగలని కోరారు.

యువగళం పాదయాత్రలో 'యువతకు భరోసా'

- నాలుగో రోజు పాదయాత్రకు జననీరాజనం
- పలమనేరు నియోజకవర్గంలో అపూర్వ స్వాగతం

ప్రజాశక్తి- వీకోట

యువకులు చెప్పుకునే కష్టాలకు, ఉపాధి కోల్పోయిన వారి కన్నీళ్లకు, విద్యార్థులు తెలియజేసే సమస్యలకు ఇలా.. ప్రతి ఒక్కరికీ రానున్న తమ ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తామన్న భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నాలుగో రోజు యువగళం పాదయాత్ర పలమనేరు నియోజకవర్గం లోని వీకోట మండలం లోనికి ప్రవేశించింది. అన్నవరం వద్ద వీకోట మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో లోకేష్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కారకుంట వద్ద నియోజకవర్గ పరిధిలోని రెడ్డిసామాజిక వర్గం వారితో మమేకమై పాదయాత్ర కొనసాగించారు. పదగలకుప్పం వద్ద పట్టురైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గందారుమాకులపల్లె వద్ద నియోజకవర్గంలోని వడ్డెర సామాజికవర్గం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేష్ ప్రసంగిస్తూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేతి వత్తుల వారికి అందించిన ఆదరణ పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం నీరుగార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదని ఒట్టి మాటలు చెప్పి మొండి చేయి చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఉపకులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు మంజూరు చేయక బీసీలను మోసగించిన ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు.

పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్

తెలుగు యువత 'హలో లోకేష్'

స్థానిక జిఎంఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో యువతతో మమేకమయ్యారు. ఈ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజులు సక్రమంగా చెల్లించడం లేదని ఉన్నత చదువులకు అవస్థలు పడుతున్నామని విద్యార్థులు ఏకరుపెట్టారు. గత ప్రభుత్వంలో వీకోటలో ఏర్పాటు చేసిన గార్మెంట్స్ ప్రస్తుత ప్రభుత్వం మూసివేయడంతో ఉపాధి కోల్పోయామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువు చదివిన విద్యార్థులకు పొరుగు రాష్ట్రాలైన బెంగళూరు చెన్నైలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని, మన రాష్ట్రంలో ఉద్యోగాలు దొరకటం లేదని విద్యార్థులు లోకేష్కు విన్నవించారు. మన రాష్ట్రంలో ఉన్నత చదువులకు వ్యవసాయం ఆటోలు టాక్సీలు నడపడమే జీవనోపాధిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువతకు కారణాలు చెప్పకుండా ఈ ప్రభుత్వంలో ఉద్యోగాలు తొలగించారని నిరుద్యోగులు తమ గోడు వెళ్ళ పోసుకున్నారు. వీటిపై స్పందించిన లోకేష్ బాబు 39400 కంపెనీలను చంద్రబాబు గత ప్రభుత్వంలో తీసుకొచ్చి 5.13లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించారన్నారు. జగన్ అధికారం చేపట్టాక రివర్స్ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారని రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని ప్రతిఒక్కరు దీన్ని గుర్తించి రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కర్ణాటకలో పెట్రోల్ కొట్టించిన లోకేష్..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రజల నిత్యావసర వస్తువులతో పాటు డీజిల్, పెట్రోల్ ధరలను అమాంతరం పెంచి ప్రజలపై బాదుడే బాదుడుతో మోయలేని భారాన్ని మోపిందన్నారు. వికోట మండల సరిహద్దు కర్ణాటక రాష్ట్రం పెట్రోల్ బంకులు వద్ద లోకేష్ బాబు పెట్రోల్ కొట్టి ధరల వ్యత్యాసాన్ని వివరించారు. రాష్ట్ర అభివద్ధిని నీరుగార్చి రాష్ట్ర ప్రజలకు ఈప్రభుత్వం అప్పుల ఊబిలోనికి నెట్టివేసిందన్నారు. ప్రభుత్వం ఆదాయ మార్గాలను వదిలి పన్నుల భారాన్ని పోతుందని విమర్శించారు. వారి వెంట మాజీ మంత్రి అమర్నాథ్రెడ్డి, చిత్తూరు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పులివర్తి నాని, స్థానిక నేతలు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ధీరజ్, సతీష్ నాయుడు, దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

జగనన్న చేదోడు పంపిణీ

రజక, నాయీబ్రాహ్మణ, దర్జీలకు లబ్ధి : కలెక్టర్

చేదోడు చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: మూడో విడత జగనన్న చేదోడు రాష్ట్ర వ్యాప్తంగా 3,30,145 మంది అర్హులైన రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్క చెల్లెమ్మలకు రూ.330.15 కోట్ల ఆర్థికసాయాన్ని పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సోమవారం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులతో, లబ్ధిదారులతో హాజరై సిఎం సమావేశ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలు అధికవడ్డీలకు ఇతరులను ఆశ్రయించరాదని ఆర్థికంగా వారు ఎదగాలనే సదుద్దేశ్యంతో కులవత్తి చేసుకునే దుకాణాలు కలిగిన రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు సంవత్సరానికి రూ.10వేల చొప్పున 5సంవత్సరాలు రూ.50వేలు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని 10813మంది లబ్ధిదారులకు రూ.10 వేల వంతున వ్యక్తిగత ఖాతాలకు జమ చేయనున్న మొత్తం రూ.10.813 కోట్లు మెగా చెక్కును కలెక్టర్ అందచేశారు. ఇందులో టైలర్స్ 6122, రజకులు 3567, నాయి బ్రాహ్మణులు 1124 మందికి లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. అర్హత ఉండి ఎవరికైనా జగనన్న చేదోడు అందకుంటే వారు మళ్ళీ సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి సోషల్ ఆడిట్ అనంతరం వచ్చే జూన్, డిసెంబర్ నెలలో అర్హత మేరకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార ఇన్చార్జి అధికారి భాస్కర్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఏఈఓ బాబురెడ్డి, బిసి సంక్షేమశాఖ, కార్పొరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు

సౌకర్యాలు కల్పించాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- గూడూరు: ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం మెరుగైన సేవలందించాలని తూర్పు రాయలసీమ జిల్లాల పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ధీటుగా ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, కళాశాలలో అధ్యాపకులు 70శాతం పైగా పనిచేస్తున్నారని అన్నారు. ఉన్నత చదువులు చదివిన వీరికి అసంఘటిత కార్మికులకు ఉన్న కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదిస్తే ప్రైవేట్ ఆధ్యాపకుల, ఉపాధ్యాయల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు చిత్తశుద్ధితో కషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ గుర్తింపుతో నిర్వహించబడుతున్న ప్రైవేట్స్కూల్స్లో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఇచ్చిన యుడిఎస్సి కోడ్ ఆధారంగా ఉపాధ్యాయుల అందరి పేర్లు డీఈవో కార్యాలయం తమ వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఆత్మగౌరవంతో పనిచేసేలా ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్స్తో ప్రభుత్వానికి ఇప్పటికే శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల వాణీ వినిపించారన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో కోరారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి

శ్రీవారి సేవలో నటి కాజల్ అగర్వాల్

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారిని ప్రముఖనటి కాజల్ అగర్వాల్ దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆమె కుమారుడితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, జనసేన నేత నాదెండ్ల మనోహర్, బెంగుళూరు ఎంపీ తేజస్విసూర్యలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

డయల్ యువర్ కమిషనర్కు 14 ఫిర్యాదులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలం వ్యవధి లోపల నగర ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరికష్ణ అధికారులు ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఫిర్యాదుల్లో ఫుట్పాత్ పైన తోడు బండ్లు వ్యాపారం చేస్తున్నారని, ప్రజలకి ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అలాగే సప్తగిరినగర్లో రోడ్లు మొత్తం గొంతులు ఏర్పడి పూర్తిగా పాడైపోయాయని, కొత్త రోడ్లు వేయవలసిందిగా కోరారు. మధురానగర్లో భూగర్భ డ్రైనేజ్ పొంగుతోందని, సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. అలాగే పలువురు వారివారి సమస్యలను కమిషనర్కు విన్నవించుకున్నారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్ సునీత, ఉపకమిషనర్ చంద్రమౌళేశ్వరరెడ్డి, హెల్త్అధికారి హరికష్ణ, ఆర్ఓలు సేతు మాధవ్, కెఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, సెక్రటరీ రాధిక, డిసిపి దేవి కుమారి, ఏసిపిలు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, సూపరింటెండెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి జూపార్కులో ధరల పెంపు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలోని ఎస్వి జూ పార్కులో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెంచుతున్నట్లు జూపార్కు క్యూరేటర్ సెల్వం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూపార్కు ప్రస్తావన్న ప్రవేశం పెద్దలకు రూ.50పిల్లలకు రూ.10లు ఉండేదని, దాన్ని ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.30లుగా మార్పు చేశామన్నారు. బ్యాటరీ వెహికల్ పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50, టికెట్ ఫర్ఫోర్గెనేర్స్ పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.100, నాలుగు చక్రాల వాహనాలకు రూ.750, వీడియో కెమెరాకు రెండు వందలు, స్టిల్ కెమెరాకు రూ.50రూపాయలు చొప్పున ధరలు నిర్ణయించామన్నారు. సందర్శకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

వేద విశ్వవిద్యాలయం అకడమిక్పై సమీక్ష

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: వేద వారసత్వాన్ని, విజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు యూనివర్సిటీ, వేదపాఠశాలల వేద పండితులు అందరూ సమిష్టిగా కృషిచేయాలని టిటిడి ఈవో ఏవీ.ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఈవో సోమవారం వేదవిద్య, పరిపాలనా అంశాలపై వైస్ ఛాన్సలర్ రాణి, సదాశివమూర్తి, జేఈవో సదాభార్గవితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, టిటిడి ఆధ్వర్యంలో నడిచే అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాల్లు, పాఠశాలల్లోని విద్యార్థులు బోధన సిబ్బంది అవసరాలు, మౌలిక సదుపాయాలు, ఖాళీగా ఉన్న పలు శాఖల భర్తీలు తదితర సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు వివరించారు. సమస్యల పరిష్కారానికి అకడమిక్ బాడీని ఏర్పాటు చేసి, నెలవారీ సమావేశాలు నిర్వహించాలని ఈవో ఆదేశించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధేశ్యామ్, డీఈవో భాస్కర్రెడ్డి, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, టీటీడీలోని అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాల్స్, ఈఈ మల్లిఖార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక జీవో 1ని రద్దు చేయకపోతే..

జగన్ రెడ్డి ఇంటి బాట తప్పదు..

వామపక్ష పార్టీ నాయకులు హెచ్చరిక

ప్రజాశక్తి- తిరుపతి టౌన్, తిరుపతి సిటీ:

ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న రాష్ట్రంలో జగన్రెడ్డి ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తూ అప్రజాస్వామికమైన జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని తక్షణమే జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయకపోతే జగన్రెడ్డికి ఇంటి బాట తప్పదని, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.హరినాథ్రెడ్డి హెచ్చరించారు. సోమవారం శాంతి దూత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తిరుపతి గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపుమేరకు నల్ల రిబ్బన్లతో, కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు ఉన్న రాష్ట్రంలో, జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య బద్ధంగానే పాదయాత్రలో రోడ్ షోలో నిర్వహించి, అధికారంలోకి వచ్చాడన్న విషయాన్ని మరిచిపోయడా అని ప్రశ్నించారు. నేడు ప్రతిపక్ష పార్టీలను, ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే పద్ధతులలో, అప్రజాస్వామికంగా చీకటి జీవోలను తీసుకురావడం చూస్తుంటే, నాటి బ్రిటిష్ పాలకుల వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్రం సత్యాగ్రహంతో వచ్చిందని ప్రజలందరూ నమ్ముతున్నారని, అందుకోసమే నేడు సత్యాగ్రహాన్ని పాటించిన మహాత్మాగాంధీ సాక్షిగా నిరసన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే పునరాలోచించి జీవో నెం1ని రద్దుచేసి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో రౌడీరాజ్యం పాలన కొనసాగుతుందని, అందులో భాగంగానే ఈ జీవో నెంబర్ 1 కూడా తీసుకొచ్చారని, ఇది జగన్మోహన్ రెడ్డికి తగదని హితవు పలికారు. మంత్రులు మంత్రుల్లా కాకుండా ప్రజల్ని రెచ్చగొడుతూ వీధిరౌడీల్ల వ్యవహరిస్తున్నారని, అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని, ఇలా చేయడం రాజ్యాంగ విలువలను తుంగలోదొక్కడిమేనని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.సుబ్రమణ్యం, మాధవ్, సాయిలక్ష్మి, కే.వేణు, నరేంద్ర, మల్లికార్జునరావు, మునిరాజా, దేవానందు, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, కె.రాధాకష్ణ, బి.నదియా, జె.విశ్వనాథ్, నాయకులు ఎన్.శివ, ఉదయ్, బండి చలపతి, ఎం.రామకష్ణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

మహిళా సాధికారత, భద్రతే ధ్యేయంగా సైకిల్ యాత్ర

తిరుపతి నగరానికి చేరిన ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు

ఆశ మాలవీయను సత్కరిస్తున్న తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి సిట: 'మహిళా సాధికారత, మహిళా భద్రత' ధ్యేయంగా సైకిల్ యాత్రను ఒంటరిగా ప్రారభించిన ప్రముఖ సైకిల్ రైడర్ ఆశ మాలవీయ సోమవారం తిరుపతి నగరానికి చేరుకున్నారు. ఆమెను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆశ మాలవీయ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు, తన 3వ యేటనే తన తండ్రిని పోగొట్టుకొని తన తల్లి రాజుబాయి ప్రోత్సాహంతో పిజి (ఫిజికల్ ఎడ్యుకేషన్)ను పూర్తి చేసి, నేషనల్ ప్లేయర్ అట్ మౌంటేనీరింగ్గా ఉంటూ, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అట్ మౌంటేనీరింగ్ను సాధించారు. ఈ ఘనతలన్నింటిని తన తల్లి ప్రోత్సాహంతోనే సాధించారు కాబట్టి ప్రపంచంలో మహిళలకు ఈ దేశానికి మించిన సురక్షితమైన దేశం ఉండదనే విషయాన్నీ దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర చేసి ప్రపంచానికి నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ నాటారం గ్రామం, రాజగర్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆశ మాలవీయ 2022 నవంబర్ 1వ తేదిన భోపాల్ మధ్యప్రదేశ్ నుంచి ఆల్ ఇండియా సైకిల్ టూర్ ప్రారంభించారన్నారు. ఈ సైకిల్ టూర్లో భాగంగా ఆదివారం సాయంత్రం చెన్నై నుంచి మన జిల్లాలోకి ప్రవేశించారని తెలిపారు. మహిళా సాధికారత మరియు మహిళా భద్రత గురించి ఆమె చేస్తున్న ప్రచారయాత్ర సంకల్పాన్ని మెచ్చి ఈరోజు తన వంతు ప్రోత్సాహంగా ఆమెను సన్మానించి, అభినందించడం జరిగిందన్నారు. ఈ యాత్రలో 7 రాష్ట్రాల మీదుగా 8,200 కిలోమీటర్ల యాత్ర కొనసాగిందని, ఈరోజుకి 91వ రోజు పూర్తి చేసుకొని మన రాష్ట్రంలో ప్రథమంగా తిరుపతి జిల్లాలో అడుగుపెట్టి నేడు మన తిరుపతి నగరానికి చేరుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అదనపున ఎస్పీలు వెంకటరావు అడ్మిన్, విమల కుమారి క్రైమ్, డిఎస్పీలు సురేంద్రరెడ్డి ఎస్బి, కాటమరాజు ట్రాఫిక్ -1, మురళీకృష్ణ ఈస్ట్, నాగసుబ్బన్న ఎస్సీఎస్టీ సెల్, రామరాజు దిశ, సిఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి- గూడూరు: పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలసత్వం చేస్తే సహించేది లేదని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. సోమవారం వీరికి మద్దతుగా దీక్షల్లో సిఐటియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండునెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతభత్యాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఏడుగురు కార్మికులకు దాదాపు పది నెలలుగా జీతాలు ఇవ్వలేదని, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మున్సిపల్ కమిషనర్ కుల వివక్ష చూపుతున్నారని, ఆ పద్ధతి మార్చుకోవాలని, కార్మికుల ఆత్మఅభిమానం దెబ్బతినేలా మాట్లాడటం మంచిది కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు మున్సిపాలిటీలో వస్తున్న రాబడి ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. కరోనా సమయంలోనూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన వారికి కనీసం జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు బి.గోపీనాథ్, పి.మణి, ముత్యాలయ్య, సుబ్బయ్య, ఆర్.శ్రీనివాసులు, బివి.రమణయ్య, అడపాల ప్రసాద్, సిపిఐ నాయకులు ఎస్కె.కాలేషా, చంద్రయ్య, శశికుమార్, టిడిపి నాయకులు బి.చెంచురామయ్య, పి.శ్రీనివాసులు, ఎన్.భాస్కర్రెడ్డి, ఇబ్రాయిల్ కుమార్, ఎస్కె.రహీం, వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో మాట్లాడుత్ను సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం

తిరుపతిలో పాప్కార్న్ చిత్ర బృందం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఎమ్మెస్ చలపతిరాజు ప్రజెంటేషన్లో రూపొందిన పాప్కార్న్ చిత్రబందం సోమవారం తిరుపతిలో హల్చల్ చేసింది. చిన్నారి పెళ్ళికూతురు ఫేమ్ హీరోయిన్ అవికాగోర్, హీరో సాయి రోనాక్తో పాటు ఆ చిత్ర బందం తిరుపతికి విచ్చేసింది. స్థానిక న్యూబాలాజీ కాలనీలోని ఎస్డిహెచ్ ఆర్ కళాశాల విద్యార్థులతో వారు సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో సాయి రోనాక్ మాట్లాడుతూ చిత్ర ప్రమోషన్ను మొదటిగా తిరుపతి నుంచి ప్రారంభిస్తున్నామని, ఈ చిత్రం పూర్తిగా యూత్సెంట్రిక్ లవ్స్టోరీ అన్నారు. ప్రేమికుల రోజును పురస్కరించుకొని ఫిబ్రవరి 10వ తేదీన ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని, దీన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలన్నారు. హీరోయిన్ అవికా గోర్ మాట్లాడుతూ విద్యార్థుల అభిమానం నాలో మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ విడుదల ఈ సినిమాను స్నేహితులు కుటుంబసభ్యులతో కలిసి వీక్షించాలన్నారు. నేను ఈ చిత్రానికి కోప్రొడ్యూసర్గా కూడా వ్యవహరించానని, మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. ఈచిత్రాన్ని ప్రతి ఒక్కరు చూసి మంచి విజయవంతం అందించాలని కోరారు. చిత్ర దర్శకుడు మురళి గంధం మాట్లాడుతూ పాప్కార్న్ చిత్రం డిఫరెంట్ మూవీ అన్నారు. హీరోయిన్ అవికా గోర్ను ఇప్పటివరకు ట్రెడిషన్గా చూశారని, ఈ చిత్రంలో ట్రెండీగా చూస్తారన్నారు. ఇది ఒక స్టైలిష్ మూవీ అని ప్రేమికులరోజు కానుకగా అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ థియేటర్కి వచ్చి ఈ చిత్రాన్ని చూసి విజయవంతం చేయాలన్నారు. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు పోటీ నిర్వహిస్తామని, అందులో గెలుపొందిన వారికి మంచి బహుమతితో పాటు హీరో, హీరోయిన్తో కలిసి డిన్నర్ చేసే అవకాశం కల్పిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, సహ నిర్మాత చలపతిరాజు, ఎస్డిహెచ్ ఆర్ కళాశాల చైర్మన్ చక్రవర్తి, కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్డిహెచ్ ఆర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న చిత్ర బృందం

'స్పందన'కు 130 అర్జీలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలవ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డికె.బాలాజీ, డిఆర్ఓ శ్రీనివాసరావు, గాలేరు-నగరి సుజల స్రవంతి స్పెషల్డిప్యూటీ కలెక్టర్ కోదండ రామిరెడ్డి, ఎస్డిసి భాస్కర్ నాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. స్పందనలో మొత్తం 130 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 98, రిజిస్ట్రేషన్ శాఖకు 1, రవాణా శాఖకు 1, పోలీసు శాఖకు 4, పంచాయతీ రాజ్కు 5, సర్వేకు 1, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు 4, గహనిర్మాణ శాఖకు 4, ఇరిగేషన్ శాఖకు 1, ఇన్కమ్ ట్యాక్స్కు 2, లీడ్ బ్యాంక్ మేనేజర్కు 1, బీసీ సంక్షేమ శాఖకు 2, మార్క్ఫెడ్కు 1, పిడి డిఆర్డిఏకు 1, ఎక్సైజ్శాఖకు 1, విద్యాశాఖకు 2, డిసిహెచ్ఎస్కు 1 రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.

శ్రీసిటిలో సిల్క్ కాలేజీ ఏర్పాటు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటిలో స్కిల్ కాలేజీని ఏర్పాటు చేశారు. ఈస్కిల్ కాలేజీలో యువతకు సాంకేతికపరమైన నైపుణ్యాలపై ఐదు నెలలు ఉచితంగా రెసిడెన్షియల్ ట్రైనింగ్ కల్పించి వారికి మల్టీ నేషనల్ కంపెనీలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ స్కిల్ కాలేజీలో ఫీల్డ్ ఇంజనీర్ ఆర్ఎసిడబ్ల్యు, ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీర్ మెకానికల్ వంటి కోర్సులకు డిప్లమా, బీటెక్ పూర్తి చేసిన యువత ఈశిక్షణను ఉపయోగించుకోవాలని జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు 91544 49677ను సంప్రదించాలని కోరారు.

విజయ్‌కుమార్‌కు యువత సన్మానం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: చెరివి పంచాయతీకి చెందిన పేదలకు అండగా ఉంటూ సేవలందిస్తున్న మంగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్‌కుమార్‌ను సోమవారం బీయన్‌కండ్రిగ మండలంలోని యువత, వాలీబాల్ క్రీడాకారులు కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండటం సంతోషంగా ఉందని.. ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. అనంతరం విజయ్‌కుమార్‌ను సన్మానించారు. వాలీబాల్ క్రీడాకారులు రాజేష్, కిరణ్ కుమార్, మధు, పోలయ్య, విక్రమ్, పవన్ పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ : బుచ్చినాయుడుకండ్రిగ తహసీల్దారు కార్యాలయాన్ని సోమవారం సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఇళ్ల స్థలాల కోసం ఆక్రమించుకుని రాళ్లు నాటారు., రెవెన్యూ సిబ్బంది గుడిసెలను తొలగించారు. ఈ విషయమై విచారించి చర్యలు తీసుకుంటామని.. తహశీల్దారు చంద్రశేఖర్‌నాయుడుతో చర్చించి నిజంగా ఇళ్ల స్థలం లేని లబ్ధిదారులకు న్యాయం చేస్తామని.. కార్యాలయం వద్ద ఎలాంటి ధర్నాలు చేయరాదని సర్ది చెప్పి పంపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, వీఆర్వోలు ప్రసాద్, రమణారెడ్డి, మురళీమోహన్, రంగయ్య, సుధా, మాధవి, వెంకటయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసాని సుమన్‌నాయుడికి సన్మానం

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా ఎంపికైన పెమ్మసాని సుమన్‌నాయుడును పుత్తూరులోని ఎంబీ రోడ్డులో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి ఇనుగుర్తి రవినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సన్మానించారు. సుమన్‌నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రలో అందరూ పాల్గొని పార్టీ అభివద్ధికి కషి చేస్తామన్నారు. జిల్లా టీఎన్‌టీయూసీ ప్రకాష్ చంద్రయాదవ్, రవి యాదవ్, మునెయ్య, రమేష్, వంశీనాయుడు, మేఘనాధం, మణి పాల్గొన్నారు.

భీములవారిపాళ్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-తడ: మండలంలోని భీములవారిపాళ్యంలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటికే చేరుతాయని తెలిపారు. స్థానిక ప్రజలు గ్రామంలో రోడ్లు, మరుగుదొడ్లు కావాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘురెడ్డి, జడ్పీటీసీ ఇందుమతి, నాయకులు కష్ణారెడ్డి, రత్నం, ప్రకాష్, కోదండం, సుందర్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు ఉచ్చూరు మునస్వామిరెడ్డి, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఓజిలి: జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ కె.విజయ కుమార్ చేతుల మీదుగా ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కుమార్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమాద్రి, తిరుపతి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి సుమన్‌రెడ్డి, జిల్లా సంఘం సభ్యులు పవన్‌కష్ణ, యామిని శ్వేత, బీఆర్ నందకిషోర్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్, డీఈఈలు హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాల్షియం నైట్రేట్ పిచికారీతో పూత

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మామిడి పూత రావడానికి కాల్షియం నైట్రేట్‌ను నీటితో కలిపి పిచికారీ చేయాలని తిరుపతి హార్టికల్చర్ శాస్త్రవేత్త సుధాకర్ పేర్కొన్నారు. స్పిక్ ఫర్టిలైజర్ కంపెనీ, ఉద్యానశాఖ సంయుక్తంగా మామిడిలో అధిక దిగుబడులు సాధించేందుకు టీటీడీ కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పుత్తూరు ఉద్యానవన శాఖ అధికారి వెంకట సౌజన్య, ఎంపీపీ మునివేలమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరధరామిరెడ్డి, స్పిక్ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : ఇటీవల జరిగిన ప్రపంచ స్థాయి (డయాబెటిస్) వ్యాసరచన పోటీలలో పుత్తూరు స్వామి వీధిలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 400 మందికి పైగా పాల్గొన్నారు. ఇందులో 30 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులతోపాటు అందరికీ ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాళ్లు రవి కిరణ్, శరవణ అందించారు. ఏజీఎం శ్రీనివాసులు, కో -ఆర్డినేటర్ బాలాజీ విద్యార్థులను అభినందించారు.

బాపూజీకి ఘన నివాళులు..!

ప్రజాశక్తి-నాగలాపురం: ఎస్.ఎస్.పురం ఉన్నత పాఠశాలలో సోమవారం మహాత్మా గాంధీజీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాలలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఈశ్వరి, సాహితీ, స్రవంతి, నాయకులు వెంకటరమణ, ఉపాధ్యాయులు షాకీరా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు మహాత్మాగాంధీ ఆశయాలను తుంగలో తొక్కుతూ కనుమరుగు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ కోఛైర్మన్ గౌడ పేరు చిట్టిబాబు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బస్టాండ్ వద్దనున్న గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. కాంగ్రెస్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, తలారి గోపి, దొరైరాజ్, రంజిత్, సత్యమూర్తి, వినోద్ పాల్గొన్నారు.

గూడూరు రూరల్: ప్రపంచానికే జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి లయన్స్ క్లబ్ సభ్యులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అహింసావాదంతో ప్రపంచదేశాల మన్ననలు పొందారని, జాతిపిత ప్రపంచానికే మార్గదర్శకులన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ బాపూజీకి ఘన నివాళు లర్పిస్తోందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కల్యాణ్ సాయి, డిస్ట్రిక్ట్ ఛైర్మన్ రామమోహన్, మురళీరెడ్డి, ఆర్. రవీంద్రారెడ్డి, ఎం.రూపేష్ రెడ్డి, మదనమేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: పెళ్లకూరు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా

నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోషి భాయ్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తిరుపతి టౌన్: స్థానిక గాంధీ రోడ్డులోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పీసీ రాయులు అధ్యక్షతన వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెయ్యి మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భానుప్రకాష్‌రెడ్డి, బీజేపీ నాయకులు అజయ్ కుమార్, ట్రస్టు డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, గాదే సుబ్రహ్మణ్యంరెడ్డి, బండి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం..!

ప్రజాశక్తి-తొట్టంబేడు: జగన్‌ది రాక్షస పాలన అని.. రానున్న న్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి దీపావళి పండుగ చేసుకుంటారని టీడీపీ మండలాధ్యక్షుడు గాలి మురళీనాయుడు అన్నారు. బోనుపల్లి పంచాయతీలో సోమవారం 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని నిర్వహించారు. యువగళం పేరుతో నారా లోకేశ్ పాదయాత్ర చేస్తే జగన్ కి ఎందుకు భయమన్నారు. మాజీ సర్పంచులు దావులూరి రామానాయుడు, లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ గంగమ్మ, రాజేంద్ర, ఉమాపతి, దాము, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: మండల కేంద్రంలో టీడీపీ మండలాధ్యక్షులు రామాంజులనాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, రాయపేడు సర్పంచ్ బాలాజీ, కరపారెడ్డి, కందస్వామి, చెంగారెడ్డి, పరమధామయ్య, శివరావు, నరేష్, భాస్కర్, మురగా రెడ్డి, వెంకట ముని, వెంకటపతి, శంకర్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా సాహిత్యాన్ని చేరువ చేయాలి

ప్రజాశక్తి-క్యాంపస్: ప్రస్తుత తరానికి తెలుగు భాషా సాహిత్యాన్ని చేరువ చేయడంతో సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య కె.రాజారెడ్డి అన్నారు. వర్సిటీ తెలుగు విభాగంలో ఐదు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్ ను సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 'తెలుగు బోధన, ప్రశ్నావళిని రూపొందించడం, మూల్యాంకనం చేయడం' వంటి అంశాలపై మైసూరు లోని భారతీయ భాషల అధ్యయన కేంద్రం (సీఐఐఎల్) ఆర్థిక సహకారంతో ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభకు వీసీ ఆచార్య కె. రాజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పోతన కవిత్వంలోని మాధుర్యం, వేమన పద్యాల్లోని తాత్త్వికత, అన్నమయ్య కీర్తనల్లోని ఆధ్యాత్మికత మేళవింపు తెలుగు సాహిత్య వైభవానికి సంకేతమని అన్నారు. సాహిత్యంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా సాహిత్యానికి సాంకేతికతను జోడించాలని సూచించారు. విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని అందించడం, మంచి ఫలితాలను సాధించడానికే ఉపాధ్యాయులు పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. వర్క్‌షాప్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వర్క్ షాప్ డైరెక్టర్ ఆచార్య రాజేశ్వరమ్మను అభినందించారు. భారతీయ భాషల అధ్యయన కేంద్రం (సీఐఐఎల్) అధికారి డాక్టర్ పంకజ్ ద్వివేది మాట్లాడుతూ ఎంతోమంది తెలుగు భాషా, సాహిత్య రంగ పరిశోధకులు పనిచేసిన తెలుగు విభాగంలో వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. సీఐఐఎల్ పరిధిలోని నేషనల్ టెస్టింగ్ సర్వీస్ (ఎన్ టి ఎస్) ప్రతినిధి డాక్టర్ బి. బీరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని అందించేందుకు ముందుగా ఉపాధ్యాయులను ప్రస్తుత పరిస్థితులు కనుగుణంగా తయారు చేసుకోవాలన్నారు. మంచి ప్రశ్నావళిని రూపొందించడం, విద్యార్థుల ప్రతిభను పరీక్షించడం, వారి ప్రతిభను మూల్యాంకనం చేయడం వంటి అంశాలపై ఈ వర్క్ షాప్ ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తెలుగు విభాగంలో ఆచార్య జీఎన్ రెడ్డి అధ్యాపకుడిగా ఉండి దేశంలోనే తొలిసారిగా వైస్ ఛాన్సలర్ అయిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ రాయప్రోలు సుబ్బారావు, పింగళి లక్ష్మీకాంతం, కోదండరామయ్య, కొలకలూరి ఇనాక్, ఆచార్య నాగయ్య, కేతు విశ్వనాథరెడ్డి, భద్రిరాజు కష్ణమూర్తి వంటి ఎంతోమంది ఉద్దండులు తెలుగు విభాగంలో ఎంతో కషి చేశారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగ ప్రొఫెసర్ కడియాల వెంకటరమణ, సీఐఐఎల్ ప్రతినిధులు డాక్టర్ పి ఆర్ హరినాథ్, డాక్టర్ ఆర్ శకుంతల, డాక్టర్ ఎం. నారాయణరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్లు మేడిపల్లి రవికుమార్, ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ, కార్యాలయ సిబ్బంది లత, అనుసూయ, జ్యోతి, 50 మంది వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలను ఉద్యమ నిలయాలుగా మారుస్తాం

ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రస్తుతం పని చేస్తున్న ప్రొఫెసర్ల వద్ద నుంచి రెండు, మూడు నెలల జీతాలు తీసుకొని వాళ్లకు వయోపరిమితి 65 సంవత్సరాలకు పెంచడానికి నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్న వార్తలను గుర్తించిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్ చేసిన ఎన్నో వేల మంది విద్యార్థులు నిరుద్యోగులుగా రోడ్లమీద తిరుగుతా ఉంటే విశ్వవిద్యాలయాల్లో ఏ ఒక్క ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న ప్రొఫెసర్ వయోపరిమితి 62 నుండి 65 సంవత్సరాలకు పెంచడానికి ఏఐఎస్‌ఎఫ్ గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఎంత మంది ప్రొఫెసర్లు రెగ్యులర్ గా పాఠాలు చెబుతున్నారో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎంతోమంది టీచింగ్ అసిస్టెంట్లు దాదాపు 20 నుండి 30 సంవత్సరాలు వర్సిటీలలో పనిచేస్తున్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నోటిఫికేషన్ రాక ఇబ్బంది పడుతున్నారని, ఈ తరుణంలో 65 సంవత్సరాలకు ప్రొఫెసర్ల వయోపరిమితి పెంచితే కొత్త యువతరం నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నోటిఫికేషన్ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 65 సంవత్సరాలు పెంచాలని చూస్తే విశ్వవిద్యాలయాల్లో ఉద్యమ నిలయాలుగా మారుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చంద్ర నాయక్, చక్రి, సురేంద్ర, గిరిబాబు, శీను, హేమంత్, రాజశేఖర్, మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వకుళామాత ఆలయ సందర్శన

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ విభాగపు కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్.ముత్తులక్ష్మీ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమత్ మహోత్సవం వేడుకలో థీమ్ కల్చరల్ ఫ్రైడ్ యూనిటీలో భాగముగా విభాగపు ఎంసీఏ విద్యార్థులు చంద్రగిరి కోటను, వకుళా మాత ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య సావిత్రి, విభాగాధిపతి ఆచార్య ఎం ఉషారాణి, విభాగపు ఆచార్యులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయకు దరఖాస్తులు పొడిగింపు

ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో 2022-2023 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తుల సమర్పించడానికి ఫిబ్రవరి 8 వరకు పొడగించినట్లు తెలిపారు. విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో సమాచారం పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియజేశారు. వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని కోరారు.

మహాశివరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయంలో వచ్చేనెల 15 నుంచి 19 వరకు జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాల గోడపత్రికలను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోమవారం తుమ్మలగుంటలోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పాలక మండలి సభ్యులతో మాట్లాడుతూ తలకోన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని.. శివరాత్రి ఉత్సవాలపై ప్రచారం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, పోలీసు బందోబస్తు, దర్శన ఏర్పాట్లు చేయాలని ఈవో జయకుమార్ ని ఆదేశించారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ ఛైర్మన్ రేవతి రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శంకరయ్య అంత్యక్రియల్లో బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ దిగువ హరిజనవాడ లో నివాసముంటున్న జంగం శివ శంకరయ్య అనారోగ్య కారణంతో మతిచెందాడు. విషయం తెలుసుకున్న రాచగున్నేరి మాజీ సర్పంచ్, జేకే స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథంనాయుడు సోమవారం పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని.. ప్రతిఒక్కరూ సహకరించాలని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి సూచించారు. సోమవారం తిరుపతి-కరకంబాడీ మార్గంలోని ఎస్వీసీఈలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ సంస్థ, బీసీడీఈ సంయుక్తంగా మొక్కల పెంపకం.. వాటి ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఇలాంటి కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ వంతు బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించడానికి ముందుకు రావాలని కోరారు. బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు బ్రహ్మకుమారి ప్రసన్న, వినోద్, బాషా మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కల్పతరువు కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా విరివిగా మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ టి.చంద్రయ్య, డాక్టర్ సుజన్ కుమార్, బిసిడిఈ సభ్యులు డాక్టర్ శోభన్ బాబు, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
హుటాహుటిన ప్రథమ చికిత్స అందజేశారు. అయితే నొప్పి బాధిస్తున్నా లోకేష్ వెంట సుధీర్ అడుగు ముందుకేయడం గమనార్హం.

యువగళం పాదయాత్రలో సుధీర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : యువగళం పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు పలమనేరు వెళ్లిన ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి సోమవారం కాలు బెనికింది. పలమనేరులో లోకేష్ పాదయాత్ర సాగుతుండగా అక్కడికి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల నడుమ స్వల్పతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో సుధీర్ రెడ్డి ఎడమ కాలు బెణికింది. దీంతో ఆయనకు హుటాహుటిన ప్రథమ చికిత్స అందజేశారు. అయితే నొప్పి బాధిస్తున్నా లోకేష్ వెంట సుధీర్ అడుగు ముందుకేయడం గమనార్హం.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ఆర్థిక అక్షరాస్యతపై చిన్నపాండూరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వారు నాబార్డ్ సౌజన్యంతో అవగాహన సదస్సును సోమవారం పాండూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ ఆఫీసర్ జయశేఖర్ పొదుపు ద్వారా బ్యాంకు రుణాలను అధిక మొత్తంలో పొంది కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వివేకానంద, అసిస్టెంట్ మేనేజర్ కష్ణ, పొదుపు మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలు అందించాలి

ప్రజాశక్తి-కేవీబీపురం: మండలంలో సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి జనార్దన్ మాట్లాడుతూ కేవీబీపురం మండలం వగత్తూరు రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ డీకేటీ భూములను శ్రీనివాసపురం గ్రామంలోని పేదలు 50 మంది గత 20 సంవత్సరాలుగా సాగులో ఉన్నారని.. రెవెన్యూ అధికారులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ స్థానికేతరులకు పట్టాలిచ్చి పేదలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సూళ్లూరుపేట మండలంలోని మతకమ్మడి గ్రామంలో ప్రభుత్వ భూమి 300 ఎకరాలలో స్థానిక పేదలు సాగులో ఉంటే రెవెన్యూ అధికారులు పట్టాలివ్వకుండా రైతులను వేధిస్తున్నారని విమర్శించారు. అనంతరం రెండు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌కు అర్జీలు అందించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగరాజు, శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ దేవరాజులు, శేఖర్, బాలాజీ, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలుంటే కుష్టువ్యాధి లక్షణాలు

ప్రజాశక్తి-పిచ్చా టూరు: స్పర్శలేని మచ్చలుంటే కుష్టు వ్యాధి లక్షణాలుగా భావించాలని పిచ్చాటూరు వైద్యాధికారి గాయత్రి సూచించారు. వెంగళత్తూరు పంచాయతీలో కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా సోమవారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వెంగళత్తూరులో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి శివయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు శాంతి, నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, పార్థీపన్, గురువారెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: కుష్టు వ్యాధి నిర్మూలనపై సోమవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య, సీహెచ్‌వో సంపూర్ణమ్మ, మైథిలి, సుధాకర్, విజయ్ కుమార్, వెంకటయ్య, మురళీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తొట్టంబేడు: కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నిర్మూలనకు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి అనూష, చంద్రశేఖర్‌రెడ్డి, అమ్మనమ్మ , కామరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

లింగ అసమానతలు అభివృద్ధికి అడ్డంకులు

ప్రజాశక్తి-క్యాంపస్: మహిళా సాధికారతలో పురుషుల భాగస్వామ్యాన్ని, బాధ్యతను తెలియజేసేందుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళ అధ్యయన విభాగం, కేంద్ర విభాగాధిపతి డాక్టర్ నీరజ నిర్వహిస్తున్న రోల్ ఆఫ్ బాయ్స్ అండ్ జెండర్ ఈక్వాలిటీ , అనే వర్క్ షాప్ సిరీస్ లో భాగంగా, కార్వేటి నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పురుష విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న జెండర్ అసమానతల వల్ల కేవలం మహిళలే కాకుండా పురుషులు కూడా బాధింపబడుతున్నారని, అవాస్తవిక పురుషత్వ, స్త్రీ భావజాలాన్ని పిన్నవయసు నుండి పిల్లల పైన రుద్దడం ద్వారా అనేక రకాల అసమానతలకు దారితీసి స్త్రీ పురుషులు ఇరువురికి హాని కలిగిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సీతా విజయులురెడ్డి, తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ వెంకటేష్, విమెన్ ఎంపవర్మెంటు సెల్ కన్వీనర్ లత, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ ప్రీతి, విద్యార్థులు పాల్గొన్నారు.

శరవేగంగా 'గర్జించే పోలీస్' షూటింగ్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మనీష్ గౌర్ హాలీవుడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నూతనంగా నిర్మిస్తున్న గర్జించే పోలీసు చిత్రాన్ని తిరుపతి, ఐతేపల్లి, రాయలచెరువు, వడమాలపేట పరిసర ప్రాంతాలలో శరవేగంగా చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు రాము మాట్లాడుతూ గర్జించే పోలీసు అనే టైటిల్ తో 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకొని సినిమా చేయడం జరుగుతుందన్నారు. ఈ సినిమాలో ప్రధాన పోలీస్ పాత్రధారి రామశర్మ నటించగా.. కథానాయికగా సాధియా నటించారు. విలన్లుగా అభి ఐతం, శివలింగంరాజు, సాల్మన్ నటిస్తున్నట్లు తెలిపారు.